శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఘనంగా ప్రజాసంకల్ప యాత్ర విజయోత్సవ వేడుకలు



**నెల్లూరు సిటీ, నవంబర్6, ప్రభాతవార్త** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ఆరేళ్ల క్రితం చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర నేటికి ఆరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జై జగన్ జైజై జగన్, జోహార్ డాక్టర్ వైయస్సార్ అనే నినాదాలతో కార్యాలయం మారుమోగింది. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నగర మేయర్ స్రవంతి జయవర్ధన్‌లతో కలిసి నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో కలిసి విజయోత్సవ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కొండ్రెడ్డి రంగారెడ్డి, ఇతర పార్టీ ముఖ్యనాయకులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్‌కుమార్‌రెడ్డి, జిల్లా వైసీపీ కోశాధికారి కోటంరెడ్డి రవీంద్రారెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శివ సునీల్‌రెడ్డి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిళ్ళ గౌరి, జిల్లా యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పేర్నాటి కోటేశ్వరరెడ్డి, పాశం శ్రీనివాస్, సిహెచ్ హరిబాబు యాదవ్, జివి ప్రసాద్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్‌రెడ్డి, కార్పొరేటర్ తాళ్లూరి అవినాష్, కోఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబినా, జిల్లా బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు వేలూరి శ్రీధర్‌రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ మోయిల్ల సురేష్‌రెడ్డి, రామిరెడ్డి, మేఘనాథ్‌సింగ్, జయవర్ధన్, పవన్‌కుమార్‌రెడ్డి, ప్రభాకర్, శరత్‌చంద్ర, నవాబ్‌జాన్, వినోద్‌కుమార్, మురళీరెడ్డి, రఘురాంరెడ్డి, ఆశోక్ దాస్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మైనింగ్ లీజుకి అనుమతులు ఇవ్వొద్దని వినతి



**సైదాపురం, నవంబర్ 6, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురం సమీపంలో ఉన్న అటవీ భూముల్లో సర్వే నెంబరు 532లోని లీజు గడువు ముగిసిన షామైన్ మైన్‌కి మరలా మైనింగ్ నిర్వహించేందుకు లీజు అనుమతులు ఇవ్వద్దని దాడిచెట్టిపల్లి గ్రామస్తులు, ఆ ప్రాంతంలో నివసిస్తున్న కాలనీ ప్రజలు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిరసన తెలుపుతూ తహశీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షామైన్ మైన్‌కి మైనింగ్ పునరుద్దించేందుకు సన్నాహాలు చేస్తున్నారని లీజు ఇవ్వడం వలన అనేక ఇబ్బందులకు గురవుతామని వారు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా మనషులు, చిన్న పిల్లలు, మూగజీవాలు సంచరించడంతో బ్లాస్టింగ్ చేయడం వలన ప్రాణహానీ ఉందని అధికారులు స్పందించి మైనింగ్ లీజులు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించండి



**నెల్లూరు అర్బన్, నవంబర్6, ప్రభాతవార్త** జగనన్నకు చెబుదాం(స్పందన) అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో కూడిన పరిష్కారం చూపించాలని జిల్లా కలెకర్ హరినారాయణన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, జడ్పి సీఈవో చిరంజీవి, పిడిడిఆర్డిఏ సాంబశివారెడ్డి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీదారు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం మార్గం చూపాలని కలెక్టర్ అన్నారు. ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యలకు వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపించాలని, ఫిర్యాదులు ఫిర్యాదులు పునరావృత్తం కాకుంఆ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు సుధాకర్‌రాజు, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, సర్వే అధికారి హనుమాన్ ప్రసాద్, మెప్మా పిడి రవీంద్ర, హౌసింగ్ పిడి నాగరాజు, డిఈఓ గంగాభవాని, ఐసిడిఎస్ పిడి హేన సుజన్, డిసిహెచ్ఎస్ రమేష్‌నాథ్, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ బాలాంజనేయులు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ అధికారులతో మేయర్ సమీక్షా సమావేశం



**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్6, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం, రీసర్వే విభాగం అధికారులతో మేయర్ స్రవంతి జయవర్ధన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం కార్పొరేషన్‌లోని మేయర్ కార్యాలయలంఓ జరిగిన ఈ సమావేశంలో రీసర్వే, లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం, భవన క్రమబద్ధీకరణ పథకం, నిర్మాణాల ప్లాన్ అనుమతులు, భవనాల మార్ట్‌గేజ్, ప్రచార పన్నుల వసూళ్ళు, రోడ్డు అక్రమ పన్నుల వసూళ్ళు వంటి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని మాస్టర్ ప్లాన్‌లో ఏమైనా మార్పులు, చేర్పులు జరిగాయని అధికారులను అడ్డంగా జరిగిందని, రీసర్వేలో భాగంగా డ్రోన్ సర్వే పూర్తి అయిందా లేదా అని కూడా అడగడం జరిగిందని మేయర్ తెలిపారు. యల్ఆర్‌యస్ పథకాల గురించి మొత్తం ఎన్ని అప్లికేషన్లు వచ్చాయి, వాటిలో ఎన్ని పూర్తి అయ్యాయి, పూర్తికాని అప్లికేషన్స్ గల కారణాలు అడిగి తెలుసుకుని తర్వతగిని వాటిని పూర్తి చేయాలని అధికారులకు మేయర్ ఆదేశించారు. ప్రకటన బోర్డుల వల్ల ప్రజలకు బోర్డుల వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మేయర్ అధికారులకు సూచించారు. టౌన్‌ప్లానింగ్ విభాగాఇకి సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మేయర్ అధికారులకు సూచించారు. సమీక్షా సమావేశంలో సిటీ ప్లానర్ దేవికుమారి, అసిస్టెంట్ సిటి ప్లానర్ ధనుంజయులు, దసయ్య, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రవీణ్, టౌన్ సర్వేయర్ సోమేశ్వరరావు పాల్గొన్నారు

## మహాకార్తీక దిపోత్సవానికి మేయర్‌కు ఆహ్వానం



**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్6, ప్రభాతవార్త** ఈ నెల 26వ చ తేదీన ఇరుకళల అమ్మవారి దేవస్థానం వద్ద గల గణేష్ ఘాట్ నందు సింహపురి కార్తీక దీపోత్సవ సమితఇ ఆధ్వర్యంలో నిర్వహించబోయే మహాకార్తీక మహోత్సవానికి నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ నిర్వహకులు మేయర్ ఛాంబర్ నందు సోమవారం కలిసి ఆహ్వానించారు. మహాకార్తీక దీపోత్సవం సందర్భంగా గణేష్ ఘాట్ నందు ప్రత్యేక పారిశుద్యం, విద్యుత్ దీపాలు, తాగునీరు, మరుగుదొడ్లు, ఏర్పాటు చేయాలని నిర్వహకులు మేయర్‌ను కోరారు. అందుకు మేయర్ స్రవంతి జయవర్ధన్ స్పందిస్తే నగరపాలక సంస్థ నుంచి అవసరమం మేరకు అన్ని సౌకర్యాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## 147విలేజ్ వాలంటరీ పోస్టుల నోటిఫికేషన్ విడుదల

**నెల్లూరు అర్బన్, నవంబర్6, ప్రభాతవార్త** జిల్లాలో ఖాళీగా ఉన్న 147విలేజ్ వాలంటరీ పోస్టులను నోటిఫికేషన్ జారీ తేదీ నాటికి ఏర్పడే అన్ని ఖాళీలు కలుపుకొని నియామకాలు జరుగుతాయని కలెక్టర్ హరినారాయణన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7వ తేదీన మండలాల వారీగా సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులు నోటిఫికేషన్‌విడుదల చేయవలసిందిగా, అభ్యర్ధుఉలు జనవరి1, 2023 నాటికి 18సంవత్సరాల వయస్సు ఉండి 35సంవత్సరాల వయస్సు కలిగిన 10వ తరగతి చదివిన వారు ఈ నెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు అన్లైన్లో అప్లికేషన్లు గ్రామవార్డు సచివాలయం.ఏపి.జీవోవి.ఇన్ వెబ్‌సైట్లో నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. అభ్యర్ధుల నియామకమాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిబంధనలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ మేరకు నియామకాలు జరుగుతాయనితెలియజేశారు.

# లక్ష్యాలను నిర్ధేశించిన గడువులోగా పూర్తి చేయాలి



**నెల్లూరు అర్బన్, నవంబర్6, ప్రభాతవార్త** సోమవారం సాయంత్రం జిల్లా పరిషత్ సమావేశహాల్లో జిల్లా కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌తో కలిసి అధికారులతో సమావేశమై సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా ప్రాధాన్యత ఇండికేటర్స్ లక్ష్య సాధన, మహిళల ఆరోగ్యం, పిల్లల సంక్షేమం, విద్య, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం సరఫరా, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో 100శాతం అమలు, విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర, నాడునేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో చేపడుతున్న పనుల పురోగతి, జగనన్నకు చెబుదాం, రీసర్వే, హౌసింగ్ నిర్మాణాల పురోగతి, జలజీవన్ మిషన్ తదితర అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రాధాన్యత కార్యక్రమాల పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతి వారం సమీక్షిస్తూ లక్ష్యాలను నిర్ధేశించడం జరుగుతుందన్నారు. ఆ లక్ష్యాల సాధనకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను రూపొందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే సర్ ప్లస్‌గా ఉపాధ్యాయులను సర్దుబాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 15వ తేదీన భూ పంపిణీ కార్యక్రమం ఉన్నందున సంబంధిత డేటాను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ళ కార్యక్రామాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు పెద్దఎత్తున చేపట్టడం జరుగుతుందని, జిల్లాలో పెండింగ్ ఉన్న పనులు త్వరగా పూర్తి చేయడంతోపాటు మౌళిక సదుపాయాల్లో భాగంగా త్రాగునీరు సదుపాయం, విద్యుత్ కనెక్షన్, ఇంకుడు గుంటలనిర్మాణం తదితర పనులను సత్వరం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్, హౌసింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జడ్పి సీఈఓ చిరంజీవి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధాకర్‌రాజు, పశు సంవర్ధకశాఖ జెడ్పి మహేశ్వరుడు, జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్ రాజు, పశు సంవర్ధక శాఖాధికారి గంగాభవాని, డిఆర్డీఎ డ్వామా, ఐసిడిఎస్, హౌసింగ్ పీడీలు, సాంబశివారెడ్డి, వెంకట్రావు, హేన సుజన, నాగరాజు, సిపిఓ రాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య, డిసిహెచ్ఎస్ డా. రమేష్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం పోలీసులను లెక్కచేయకుండా కలెక్టరేట్లోకి దూసుకెళ్లిన దినేష్‌రెడ్డి



**నెల్లూరు అర్బన్, నవంబర్6, ప్రభాతవార్త** సోమవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట కోవూరు టిడిపి ఇన్చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. డెల్టా ప్రాంతం రైతుల హక్కుల కోసం చలో కలెక్టరేట్ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ రైతులతో కలిసి కలెక్టర్ ఎం. హరినారాయణన్‌ను కలిసి నీటిని వెంటనే విడుదల చేయాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని రైతాంగ సమస్యలను ప్రశ్నించారు.

# దళారుల మాటలు నమ్మవద్దు



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 6, ప్రభాతవార్త** నగరంలోని స్థానిక పోలీసు మైదానంలో ఉన్నటువంటి ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి నిర్వహించారు. స్పందన కార్యక్రమంలో 98 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తక్కువ ధరకే బంగారం, రెట్టింపు నగదు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో ఉద్యోగాలను ఎరగా చూపి లక్షలు వసూళు చేస్తూ నమ్మించి మోసం చేసే వారి పట్ల యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళలు, చిన్న పిల్లలు, వృద్దులకు సంబంధించిన ఫిర్యాదులలో తక్షణం స్పందించి తగిన చర్యలు తీసుకొని బాధితులకు భద్రత, భరోసా కల్పించాలని పేర్కొన్నారు. న్యాయ, రెవెన్యూ, మున్సిపల్, ఆర్అండ్‌బి పరిధిలోని అంశాల పట్ల సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, న్యాయ నిపుణులతో శాంతి భద్రతలకు విఘాతం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయా సిబ్బందికి సూచించారు. వరకట్నపు వేదింపులు, అనుమానస్పద మణాలు, బలమైన గాధలు, మిస్సింగ్, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన నమోదు కాబడిన కేసులలో ఎటువంటి అలసత్వం లేకుండా దర్యాప్తు పూర్తి చేసి, ముద్దాయిలపై తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పందన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేసేలా ఆదేశాలు జారీ చేశారు. స్పందనలో ఉద్యోగాల పేరిట మోసం, భర్త/అత్తారింటి వేదింపులు, దొంగతనం, భూ ఆస్తి వివాదాలు, వృద్ద తల్లిదండ్రులు వేదింపులు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, అనధికార చీటీలు, కుటుంబ కలహాలు, నమోదైన కేసులలో పురోగతి, ఇతర వివాదాలు, సమస్యల ఫిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. అడిషనల్ ఎస్పీ(క్రైమ్) ప్రసాద్, రూరల్ డీఎస్పీ, ఎస్‌బీ సీఐ రామకృష్ణారెడ్డి, పీఆర్ఓ వెంకటేశ్వరరావు, పోలీసు అధికారులు, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 30వరకు ఇంటర్ పబ్లిక్ పరీక్షల ఫీజులు స్వీకరణ



**నెల్లూరు, నవంబరు6 ప్రభాతవార్త-విద్య** 2024 మార్చిలో జరిగే ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో పాల్గొన దలిచే ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఈనెల 30వ తేదీ లోపు ఎటువంటి అపరాధరుసుము లేకుండా వారి ఫీజులను చెల్లించవచ్చని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. అపరాద రుసులు రూ.1000 తో డిసెంబరు 15వ తేదీ వరకు ఫీజులు చెల్లించవచ్చన్నారు. ఆ తరువాత ఎటువంటి మినహాఇంపు ఉండదని స్పష్టంచేశారు. ప్రదమ సంవత్సరం రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులు అన్నీ పేపర్లకు కలిపి రూ.550 ఫీజుల చెల్లించాలని, ఒకేషనల్ విద్యార్థులు ప్రాక్టికల్స్ కోరకు మరో రూ.250 చెల్లించాల్సి ఉంటుందన్నారు. బైపిసీ విద్యార్థులు వారి సబె జక్టులతోపాటూ మ్యాథ్స్ కూడా రాయాలనుకుంటే ఇందుకోసం మరో 150 అదనంగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరం రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులు కేవలం రెండో సంవత్సరం పరీక్షలకు మాత్రమే హాజరు అవుతుంటే రూ.550 చెల్లించాలని, ప్రదమ సంవత్సరం కూడా రాయాలనుకునే వారు మరో 550 అదనంగా చెల్లించాలని తెలిపారు. 2022 , ఆతరువాత జరిగిన పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులు వారి మార్కులను ఇంప్రూవ్ చేసుకోలనుకుంటే ద్వితీయ సంవత్సరం, ప్రథమ సంవత్సరం అన్నీ పేపర్లకు కలిపి రూ.1240 చెల్లించాలని, ప్రాక్టికల్స్‌తో కలిపి రూ.1440 చెల్లించాల్సి ఉంటుందన్నారు. మెదట, ప్రస్తుతం రాయనున్న పరీక్షల్లో ఏ పరీక్షల్లో మారు కులు అదనంగా వస్తే ఆ మార్కులను విదా ర్థులకు జతచేస్తామన్నారు. రెండేళ్ల ఇంటర్ కాలం పూర్తిచేసుకుని ఫెయిల్ అయిన విద్యార్థులకు కూడా ఇదే విధమైన ఫీజులు వర్తిస్తామని, అయితే వీరికి రీ అడ్మిషన్ చేసుకునే సౌకర్యం కూడా కల్పిస్తున్నామన్నారు. అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ రాయితీలైన అమ మ్ఒడి కూడా అందుతుదని తెలిపారు. వీరి విషయంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే 2024 పబ్లిక్ పరీక్షల అనంతరం నిర్వహించే జవాబుపత్రాల మూల్యాంకన ం కొరకు జిల్లాలో అన్నీ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్నలెచ్చర్స్ వివరాలు బ్యాంక్, ఆధార్ తదితర వివరాలు జ్ఞానభూమి పోర్టల్ ద్వారా ఈనెల 30వ తేదీ లోపు పొందు పరచాలని ఆయన తెలిపారు. తప్పుడు సమాచారం ఇచ్చిన కళాశాలలపై శాఖపరమైన చర్యలతోపాటూ అపరాధ రుసుము విధించటం జరుగుతుందన్నారు. ఇంటర్ చదువుతున్న ప్రతి విద్యార్థి వివరాలను ఆయా కళాశాలల యాజమాన్యం ఆన్‌లైన్‌లో తప్పక నమెదు చేయ్యాలన్నారు. చెక్‌లిస్టు ద్వారా సరిచూసినప్పుడు తేడా వస్తే ఆయా కళాశాలల అనుమతులు రద్దుచేస్తామని హెచ్చరించారు. అలాగే అన్నీ జూనియర్ కళాశాలల్లో రాజకీయపరమైన ప్రచారాలను అనుమతించబోమన్నారు. డిజీ లాకర్ ద్వారా 2023 లో పాస్ అయిన విదా ర్థులు వారి పాస్ సర్టి ఫికేట్స్‌ను డౌన్‌లోడ్‌చేసుకోవచ్చని ఆర్ఐఓ పేర్కొన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

# ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆగడాలకు అడ్డుఅదుపు లేకుండా పోతున్నాయి



**కావలి, నవంబరు 6 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కావలి నియోజకవర్గంలో చేస్తున్న ఆగడాలకు అడ్డు అదుపులేకుండా పోతున్నాయని సిపియం మాజీ రాష్ట్ర కార్యదర్శి మధు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజా రక్షణ బేరి బస్సు యాత్ర కావలి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా కావలి సిపియం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మధు మాట్లాడారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. అధికార పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా వున్నారని ఈ యాత్రలో స్పష్టమైందన్నారు. కావలి ఎమ్మెల్యే అరాచకాలు తారాస్థాయికి చేరాయని విమర్శించారు. ఇక్కడ అధికారులు, పోలీస్ యంత్రాంగం పూర్తిగా నిర్వీర్యమైందని దుయ్యబట్టారు. ప్రభుత్వ వ్యవస్థలు అన్ని నిర్వీర్యమయ్యాయని ప్రజలు కోడైకూస్తున్నారన్నారు.

ఇటీవల కావలిలో ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. హారన్ కొట్టారని దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. కావలిలో అధికార పార్టీ ఆగడాలు ఎలా వున్నాయో స్పష్టమవుతుందన్నారు. ఇలాంటి దాడులు కావలి నియోజకవర్గంలో ఎన్నో జరిగాయన్నారు. వీటన్నంటిపై మంత్రికి కూడా ఫిర్యాదు కూడా జరిగిందని దీనిపై ఎమ్మెల్యేకి లెక్కపక్కా లేకుండా వుందన్నారు. ఇక్కడ రోడ్లు పెద్దపెద్ద గొయ్యలతో వున్నాయన్నారు. ఇక్కడ పరిపాలన వుందా లేదో అర్ధం కాని పరిస్థితి వుందన్నారు. ఒక పక్క మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్, దేశంలో చాలా మందిని అరెస్టులు చేస్తున్నారన్నారు. ఎక్కడపడితే అక్కడ అరెస్టులు చేసి బెదిరించి బిజెపి పార్టీ లొంగదీసుకోవాలని చూస్తుందన్నారు. తెలంగాణాలో జరిగే ఎన్నికలలో బిజెపికి ఎదురుదెబ్బ తగులుందన్నారు. కెసిఆర్‌తో ఒప్పందం చేసుకుని కెసిఆర్ గెలిచినా పర్వాలేదు కానీ కాంగ్రెస్ పార్టీ గెలవకూడదని బిజెపి కుట్ర చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ఢిల్లీలో మద్దతు పెరుగుతుందని లోపాయికారి ఒప్పందం కెసిఆర్‌తో బిజెపి చేసుకుందన్నారు. బిజెపిని తెలంగాణాలో ఓడించడానికి ప్రజలు సిద్దంగా వున్నారన్నారు. మన రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం నారా చంద్రబాబునాయుడుని సొంతంగా అరెస్ట్ చేయలేదని బిజెపి మద్దతుతో అరెస్ట్ చేసిందని తెలిపారు.

బిజెపి ఒక వైపు మతోన్మాదం, ఇంకో వైపు ప్రైవేటీకరణ ఈ రెండింటిని ఆయుధాలుగా చేసుకొని పయనిస్తుందని దుయ్యబట్టారు. కృష్ణపట్నం పోర్టును ఆదానీకి కట్టబెట్టడం జరిగిందన్నారు. నీరు, సముద్రం, అడవులు, ఎయిర్‌పోర్టులు, పోర్టులు అన్ని కూడా ఆదానీకి కట్టబెడుతున్నారని ఆరోపించారు. బిజెపి పాలనలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఓడించడమే ప్రధాన కర్తవ్యమన్నారు. దానిమీద ఆధారపడిన జగన్మోహన్‌రెడ్డికి కూడా తగిన శాస్తి ప్రజలు చెబుతారని హెచ్చరించారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి అంశంపై బిజెపిని బలపర్చడం జరిగిందన్నారు. జగన్ ప్రభుత్వ అంతా అవినీతిమయమని తెలిపారు. కావలిలో గ్రావెల్ మాఫియా తారా స్థాయికి చేరుకుందన్నారు. నారా చంద్రబాబునాయుడు కూడా బిజెపికి మద్దతు ఇచ్చే ప్రయత్నాన్ని విడనాడాలన్నారు.

చంద్రబాబునాయుడుని అరెస్ట్ చేసి లోపల పెట్టింది బిజెపి వాళ్లేనన్నారు. గతంలో చాలా సందర్భాలలో చంద్రబాబునాయుడు బిజెపిని బలపరిచారని తెలిపారు. ఆ విధంగా బిజెపిని బలపరిస్తే జగన్‌కు పట్టిన గతే చంద్రబాబునాయుడుకు పడుతుందన్నారు. రానున్న రోజుల్లో జగన్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరికలు చేశారు. ఈ సమావేశంలో సిపియం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమామహేశ్వరరావు, పి. భాస్కరయ్య, సిపియం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సంగం డాక్టర్ ప్రతిమాకు ఘన సన్మానం



**సంగం నవంబర్ 6 ప్రభాతవార్త** : సంగం పిహెచ్‌సి డాక్టర్ ప్రతిమా దంపతులను వైద్యసిబ్బంది ఘనంగా సన్మానించారు. సంగం పిహెచ్‌సి నుండి ఆమె రిలీవ్ అవుతున్న సందర్భంగా ఆమెను శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు డాక్టర్ ప్రతిమ విధినిర్వహణతో ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తారని అన్నారు. కరోనా సమయంలో ఆమె మండలంలోని ప్రజలకు చేసిన సేవలు అద్భుతమని కొనియాడారు. ప్రస్తుతం ఆమె పిజి చేసేందుకు సంగం వైద్యశాల నుండి వెలుతున్నారని చెప్పారు. డాక్టర్ ప్రతిమా ఎక్కడ వున్నా విధి నిర్వహణలో ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తారని ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమా మాట్లాడుతు సంగంలో తాను పనిచేసినంత కాలం ఇక్కడి డాక్టర్లు, అధికారులు, నాయకులు, వైద్య సిబ్బంది అందరు ఎంతో సహకరించారని ప్రతిఒక్కరికి ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, పలువురు గ్రామనాయకులు పాల్గొన్నారు.

## విదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



**సీతారామపురం నవంబర్ 6 ప్రభాతవార్త** : మండలకేంద్రమైన సీతా రామపురంలోని బిట్-1 సచివాలయం నుండి తహసిల్దారు ఎంవికె సుధాకర్ రావు ఆకస్మికంగా తనీఖి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు సచివాలయం సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది బయోమెట్రిక్ హాజరు విధిగా వేయాలని డ్రస్‌కోడ్ మెయింటింగ్ చేయాలని ప్రతి రోజు సాయింత్రం మూడు గంటల నుండి 5 గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉంటు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. పలు సమస్యలపై సచివాలయాలకు వస్తున్న ప్రజల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలిగి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. అనంతరం పలు రిజిష్టర్లు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ, విఆర్ఒలు వెల్ఫేర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవాలకు ఆధారమైన భూమిని పట్టాలుగా ఇవ్వవద్దు



**వరికుంటపాడు, నవంబర్ 6 , ప్రభాతవార్త** : మా గ్రామంలో పశు పోషన ద్వారానే జీవనం సాగిస్తున్నామనీ, ఆ పశులకు మేత కు ఆధారమైన భూమిని పట్టాలు చేసి, పంపీణీ చేయవద్దంటూ మండలంలోని వేంపాడు, వెంగమాంబపురం ఎస్సీ, ఎస్టీ, బిసి లు సోమవారం తహశీల్థార్ నేలపాటి మల్లికార్జున కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ గ్రామానికి చెందిన టిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాతపూడి లాభాన్ మాట్లాడుతూ మాగ్రామంలోని సర్వే నెంబర్ 327 లో సుమారు 700 ఎకరాల పోరంబోకు భూమి ఉన్నదని, ఆ భూమిలో వాగులు, వంకలు, గుట్టలు, కుంటలు, చెక్‌డ్యాం లు, కంపచెట్లు ఉన్నవనీ, దీనితో మాగ్రామంలోని పశు పోషకులు పశువుల మేత కోసం ఈ భూమిలోకి పశువులను తోలుకుపోతారన్నారు. కొంత మంది ఆభూమిని స్వాహ చేయడానికి పూనుకొని, ఆ భూమిలో పట్టాలు మంజూరు కోసం ప్రయత్నాలు చేస్తున్నారనీ, అలాగే ఆ భూమిలో పట్టాలు కోసం ఇతర గ్రామాలకు చెందిన 100మందికి పైగా పేర్లు సైతం లిస్టులు తయారు చేసి, ఉన్నారనీ, కాబట్టి పశువులకు అవసరమైన భూమి కావున ఎలాంటి పట్టాలు మంజూరు చేయవద్దని కోరారు. పట్టాలు ఇస్తే పశువుల మేతకు ఇబ్బంది నేలకొంటుంది కాబట్టి భూ పంపీణీ ని జరుపవద్దనీ తహశీల్థార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. భూ దోపిడి దారులకు అడ్డుకట్ట వేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో నూతలపాటి బాల వెంగయ్య, చింతగుంట శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సంఘబంధం సభ్యులకు విజన్ పై శిక్షణ




**వరికుంటపాడు, నవంబర్ 6, ప్రభాతవార్త** : రాబోవు 5 సంవత్సరాల కాలంలో పోదుపు సంఘాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగడం కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన విజన్ కార్యక్రమముపై సోమవారం ఎపియం వైనారూత్ ఆధ్వర్యంలో ట్రైనర్ ఖాజారంతుల్లా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో నిర్వహించిన ఈ శిక్షణలో ఎపియం వైనారూత్ మాట్లాడుతూ విజన్ అనేది సంస్థ లేదా సమాఖ్య ,మధ్య మరియు దీర్ఘకాల భవిష్యత్తులో లక్ష్యాన్ని నిర్దేశించుకొని, అందుకు తగిన విధంగా కార్యచరణ రూపొందించుకోవడమేననీ, అందుకు తగిన విధంగా సభ్యుల్లో మార్పు దిశగా ఆలోచింపచేయడమేననీ అన్నారు. ఎన్ఆర్ఎల్ మిషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటి సంఘబంధ సభ్యులకు, సిసి లకు శిక్షణ నివ్వడం జరుగుతుందనీ తెలిపారు. అనంతరం శిక్షణలో కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమములో సిసి లు రవి, జానకి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకీ సేవ

**కోవూరు, నవంబరు 6 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం ప్రాత:కాలమునే స్వామివారికి విశ్వనాథ సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకీ సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా సురేష్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ సురేష్, ధర్మకర్తలు పి. మోహన్, ఏ. హనుమారెడ్డి, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదప్రజలకు గొప్ప వరం



**నెల్లూరు సిటీ, నవంబర్6, ప్రభాతవార్త**: రాష్ట్రవ్యాప్తంగా మహా ఉద్యమంలా జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద, మధ్యతరగతి ప్రజలకు గొప్ప వరమని నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి వ్యాఖ్యానించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 29వ డివిజన్లో గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్లో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి సూచనల మేరకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. 29వ డివిజన్లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని స్పెషలిస్ట్ వైద్యుల పర్యవేక్షణలో ఉచితంగా మందులను కూడా తీసుకోవడం జరిగింది. జగనన్న సురక్ష కార్యక్రమానికి కంటే ఎక్కువ స్థాయిలో నేడు జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అధికస్థాయిలో మంచి స్పందన రావడం ప్రత్యేకంగా చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ షేక్. సత్తార్, జిల్లా పార్టీకార్యవర్గ సభ్యులు సిహెచ్ సూరిబాబు, జేసీఎస్ కన్వీనర్ పట్టాభిరామిరెడ్డి ,అహ్మద్, హరిబాబు, నిస్సార్, అమర్, అంజాద్‌భాయ్, రహమతుల్లా, వైసీపీ నాయకులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, ముడియాల రామిరెడ్డి, వేలూరు శ్రీధర్‌రెడ్డి, నెల్లూరు పవన్‌కమార్‌రెడ్డి, చంద్రమౌళి, మహ్మద్ వలీ, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు, సచివాలయ అడ్మిన్లు, అంగన్వాడీ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక డివిజన్ ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ చేతి వృత్తిదారుల సమస్యలను పరిష్కారానికి కృషి చేయండి



**నెల్లూరు టౌన్, నవంబర్ 6, ప్రభాతవార్త** : దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తుల సమన్వయ నెల్లూరు జిల్లా కమిటీ సీపీఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రలోని , సీపీఐ(ఎం) రాష్ట్ర మాజీ కన్వీనర్ పి.మదు చేతి వృత్తిదారులకు సంఘాల సమన్వయ కమిటి రాష్ట్ర కన్వీనర్ మన్నూరు భాస్కరయ్య, టీం సభ్యులను కలిసి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ బస్సుయాత్ర సోమవారం నెల్లూరు నగరంలోని విఆర్‌సి సెంటర్ కు చేరుకోంది. చేతి వృత్తిదారులకు బడ్జెట్ కేటాయించిన నిధులు వృత్తిదారుల అభివృద్ధికి, సంక్షేమానికి, సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని వృత్తి దారులు సామాజిక రక్షణ చట్టంను తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేతి వృత్తుల నుండి దూరం చేస్తూ కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తూ చేతి వృత్తులన్నింటిని ధ్వంసం చేస్తున్నాయి. కేంద్రంలోనే మోడీ ప్రభుత్వం మహాత్మాగాంధీ పథకాన్ని రాష్ట్రీయ వికాస్ పథకాన్ని బేడ్ పాలక్ భీమా యోచనా పథకాలను రద్దు చేసిందని బడ్జెట్‌లో నిధుల కేటాయింపులో కోతలు విధిస్తున్నాయి. రాష్ట్రంలో చేనేత, కల్లుగీత, గొర్రెల- మేకల పెంపకం దారుల కుమ్మరి, కమ్మరి, మేదర, మత్స్య, రజక, వడ్డెర, వడ్రంగి, దర్జీ, కంచర, స్వర్ణ, శిల్ప, క్షీర, గోండ్ల, కలంకారి, పూసల, భట్రాజులు, దూదేకులు, వాల్మీకిబోయి వంటి కోటి డబ్బై లక్షల మంది వివిధ చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 56 రకాల చేతి వృత్తి దారులకు అభివృద్ధికి, సంక్షేమానికి, కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్లు గొప్పగా ప్రకటించి నిధులు విడుదల చేయకుండా విధివిధానాలు రూపొందించకుండా కేవలం కార్పొరేషన్ చైర్మన్లు, డైరక్టర్లను నియమించి వారికి రాజకీయ, ఉపాధి కల్పించి వేతనాలు, అలవెన్సులు చెల్లిస్తూ బీసీ తరగతులను తీవ్ర మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధులు కూడా వృత్తి దారుల ప్రయోజనాలు కల్పనకు ఉపయోగించలేదు. బీసీ సెప్లాన్కి 35 వేల కోట్లు రూపాయలు నిధులు కేటాయించి ఆ నిధులు కూడా ప్రభుత్వం ఇతర ప్రయోజనాలకు మళ్లించి బీసీలకు, వృత్తి దారులకు తీవ్ర అన్యాయం చేసింది. చేతి వృత్తిదారులకు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధులు, సంక్షేమానికి ఖర్చు చేయాలి, వృత్తిదారులకు సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలి. సామాజిక రక్షణ చట్టం వృత్తి దారులకు తేవాలని, ప్రతి వృత్తి దారుని కుటుంబ సంక్షేమం కోసం రూ.25వేలు ఆర్థిక సహకారం(నగదు బదిలీ) అందించాలని, ప్రతి వృత్తి దారుని కుటుంబానికి నెలకు 200 యూనిట్లు కరెంటును ఉచితంగా మంజూరు చేయాలని, వృత్తి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన వృత్తిదారుని కుటుంబానికి 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని వృత్తిదారుల ఫెడరేషన్లు, కార్పొరేషన్లకు నిధులు కేటాయించి ఖర్చు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి వృత్తిదారునికి రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని, కులగణన సర్వే చేపట్టి జనాభా ప్రాతిపదికన వృత్తి దారుల రక్షణ, సంక్షేమం, అభివృద్ధికి నిధులు కేటాయించి వృత్తి దారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వృత్తి దారుల కుటుంబాలను ఆదుకునే విధంగా తమరు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్, ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు నేరెళ్ళ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి రేకులకుంట అంకయ్య, కోశాదిధికారి పి.సురేంద్ర జిల్లా నాయుకులు బి.వెంకటేశ్వర్లు, ఓడూరు వెంకటకృష్ణయ్య, పోట్టేపాలెం, సుధాకర్, రాపటి శ్రీనివాసులు, నేరెళ్ళ వెంకట రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కు చెబుదాం కు అధికారులు డుమ్మా



**వరికుంటపాడు, నవంబర్ 6, ప్రభాతవార్త** : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల సమస్యలను ఎక్కడి అక్కడే పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న జగనన్న కు చెబుదాం కార్యక్రమము వరికుంటపాడు మండల అధికారుల పుణ్యామా అనీ అభాసుపాలు అవుతుంది. జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతం కావడంతో ఏ జిల్లా అధికారి తొంగిచూడడనే నమ్మకమో లేక మా జోలికి ఎవరు వస్తారు లే అని మండల అధికారులు తమ ఇస్టానుసారం వ్యవహరిస్తూ, జగనన్న చెబుదాం కార్యాక్రమానికి డుమ్మా కొడుతున్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమానికి నిర్ణిత సమయంలో వైద్యశాఖ, వ్యవసాయశాఖ సిబ్బంది రాగా, ఎంపిడిఓ కార్యాలయ సినియర్ సహాయకులు మాత్రమే హాజరుకావడం, అర్జీలు ఇచ్చేందుకు వచ్చే అర్జీ దారుడిని మండల అధికారులు రావాలి అంటూ అర్జీలు స్వీకరించకపోవడం ,ఈ స్పందన కార్యక్రమము తీరు తెన్నులను ఎండగట్టవచ్చు. వరికుంటపాడు గ్రామ పంచాయతీ కి సంబందించిన బోయిడి ప్రసాద్ వివిధ సమస్యలపై జగనన్నకు చెబుదాం కార్యక్రమములో 10.30 గంటలకు కార్యాలయానికి రాగా అర్జీలు స్వీకరించే మండల అధికారి లేక పోవడంతో ఆ అధికారి కోసం ఆయన పడిగాపులు కాసారు. 11.54 నిమిషాలకు ఎంపిడిఓ, మండల విద్యాశాఖాధికారి జగనన్న చెబుదాం కార్యాక్రమము నిర్వహించు సమావేశ మందిరంలోకి రావాడం విశేషం... ఏది ఏమైన ఈ జగనన్న కు చెబుదాం కార్యాక్రమానికి అన్ని శాఖల అధికారులు డుమ్మా కొట్టడం కొసమెరుపు.

## చిరుజల్లులకే రహదారి బురదమయం

**చేజర్ల, నవంబర్6, ప్రభాతవార్త** :చేజర్ల మండలంలోని మడపల్లి గ్రామ రహదారి కొద్దిపాటి చిరుజల్లులకే వర్షపునీరు రోడ్లపై చేరడంతో చిత్తడిగా బురదమయంగా మారడంతో ఈ రహదారిపై ప్రయాణం చేయాలంటే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే పెద్ద పెద్ద గుంటలు దీనికి తోడు చిన్నపాటి వర్షానికి గుంతల్లో నీరు చేరడంతో వాహనచోదకుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాదచారులు ఈ రహదారిపై వెళ్ళాలంటే బురద నీటిలో వెళ్ళలేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. వర్షపునీరు గుంతల్లో చేరడం వలన ఈ రహదారిపై రాత్రి సమయాల్లో ద్విచక్రవాహనదారులు ప్రయాణం చేయాలంటే నరకయాతన అనుభవిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రజా ప్రతినిధులు , అధికారులు రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పెగళ్ళపాడు ఎస్సీ పాఠశాల వార్షిక తనిఖీ



**మర్రిపాడు, నవంబర్6, ప్రభాతవార్త** : మర్రిపాడు మండల విద్యాశాఖాధికారి-2 ధనలక్ష్మి పెగళ్ళపాడు ఎస్సీ ప్రాథమిక పాఠశాల లో వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల నిర్వహణ, విద్యార్థుల సామర్థ్యాలు, ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలు , నాడు-నేడు , మధ్యాహ్న భోజనం తదితర అంశాల గురించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెలలో 5పాఠశాలలో వార్షిక తనిఖీ నిర్వహిస్తున్నామని ఈ తనిఖీల్లో పాఠశాలలకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌జి రాజేంద్ర కుమార్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు , సహోపాధ్యాయురాలు సంపూర్ణమ్మ, సిఎంఆర్‌టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు సియం కావాలంటూ శ్రీబంగమాలినీ శతచండి రుద్రయాగం



**కలిగిరి, నవంబర్06, ప్రభాతవార్త;** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల్లో మరలా వఖ్యమంత్రి కావాలంటూ ప్రజలను చల్లగా చూడాలనితెలుగుదేశంపార్టీ ఉదయగిరి ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు కోరుకున్నారు. కలిగిరి మండలం ఏపినాపిలో బాబు సియం కావాలంటూ అదేగ్రామానికి చెందినవేళ్ల నరేంద్ర (రైతుస రేంద్ర) గ్రామంలో శ్రీ భంగమాలిని విద్యాస హితచతశంఢీ రుద్రయాగం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ జ్యోతి రాస్తు విధ్యాపీఠంవైదికనిర్వాహణ బ్రహ్మశ్రీ డాక్టర్‌శ్రీమహేశ్వరశర్మ శిద్దాంతిగారి నేతృత్వంలో 15మంది రుత్వికులతో విధ్యా యాగ హితశతచండీ యాగం నిర్వహిస్తున్నారు. ఈ యాగానికి ముక్యఅతిదిగా హాజరైన బొల్లినేనివెంకట రామారావుకు వేదపండితుల ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం బొల్లినేని విలేఖర్లతో మాట్లాడుతూ పాలకులు ధర్మంతప్పినప్పుడు రాష్ట్రంలో ఇబ్బందులు కలిగినప్పుడు ఇలాంటి దైవకార్యక్రమాలు ,యజఞయాగాదులు చేయక తప్పడంలేదన్నారు. అందుకోసమే రాష్ట్రానికి సరైన పాలకుడు పాలకుడు కావాలి అలాంటి ఏకైకనాయకుడు చంద్రబాబునాయుడు ఒక్కడేనన్నారు. బాబుపై పెట్టిన అక్రమ కేసులనుండి బయట పడాలని, బాబు ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు చల్లగా ఉండాలని ఈ యాగం చేయడమైందన్నారు. రాష్ట్రంలై వైసిపి పాలన రోజురోజుకూ దుర్మార్గం పెరిగిపోతుందన్నారు. కష్యలు, కార్పణ్యాలతో పాలన సాగిస్తూసంక్షేమాన్ని గాలికి వదిలేశారన్నారు. ఈ యాగపలితంగా నియోజగక వర్గప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని వెంకటసుబ్బయ్య, మండ లపార్టీ అధ్యక్షులు బిజ్జం వెంకట క్రిష్ణారెడ్డి సర్పంచిలు వరప్రసాద్, వెంగపనాయుడు, క్లష్టరు ఇన్చార్జీ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ఖచ్చితంగా పాటించాలి



**ఉదయగిరి, నవంబర్6, ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి జడ్పి హైస్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని స్కూల్ కమిటీ చైర్మన్ షేక్. రియాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఆయన భోజనం విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని సమస్యలు ఏవైనా ఉంటే హెచ్ఎం దృష్టికి లేదా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 6సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రజా సంకల్ప యాత్ర



**ఉదయగిరి, నవంబర్6, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఉదయగిరిలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకత్ప యాత్ర చేపట్టి 6సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద ఉన్న వైయస్ విగ్రహానికి పూల మాలలు వేసి ఉదయగిరి మండల వైసీపీ కన్వీనర్ సీఎం ఓబుల్‌రెడ్డి ఘనంగా సంబరాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల కష్టనష్టాలను ప్రత్యక్షంగా చూసిన జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను కూడా ప్రజలకు అందించారని 98శాతం హామీలు పూర్తి చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ప్రజాసంకల్ప యాత్రలో ఆయన తీసుకున్న నిర్ణయాలు నేడు ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు వచ్చే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మరలా సీఎంగా చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం భారీ కేక్‌ను కట్‌చేసి వైసీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అచ్చి భాస్కర్‌రెడ్డి, కల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి, వీరా రెడ్డి, వైసీపీ యువనాయకులు గాజుల షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## గంగపట్నం లిఖితకు పునర్జన్మ ప్రసాదించిన దాతలకు అభినందనలు



**కావలి రూరల్, నవంబరు 6 ప్రభాతవార్త** ఇటీవల అనారోగ్యానికి గురైన సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర కుమార్తె, నాట్యగురువు గంగపట్నం లిఖిత సంపూర్ణ ఆరోగ్యంతో రావడంతో కావలి రవి నర్సింగ్ హోమ్‌లో సోమవారం లిఖితకు పునర్జన్మ ప్రసాదించిన దాతలకు అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలోగంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ తన కుమార్తె లిఖిత అనారోగ్యంతో చాలా క్లిష్ట పరిస్థితిలో వుండగా చెన్నై అపోలో వైద్యశాలలో చేర్చడం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో మానసికంగా, ఆర్థికంగా ఎన్నో సమస్యలతో బాధపడుతున్న సమయంలో రవి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ పి. శివప్రసాద్, డాక్టర్ అల్లం శ్రీనివాసులు ధైర్యాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. నా బిడ్డ మృత్యువుతో పోరాడుతున్నప్పుడు కావలిలోని వైద్య బృందంతో పాటు రెడ్‌క్రాస్, అనేక మంది దాతృత్వం, విద్యాసంస్థల యాజమాన్యాలు, డాన్స్ మాస్టర్స్ అసోసియేషన్ సహకారం, టీం సేవియర్స్, తన క్లాస్‌మేట్స్, మహిళా సంఘాలు, పొదుపు సంఘాలు, ఫేస్‌బుక్ మిత్రులతో పాటు ఆ భగవంతుని ఆశీస్సులు కారణంగా నా బిడ్డ లిఖితకు పునర్జన్మను ప్రసాదించాయని తెలిపారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు మనోధైర్యాన్ని కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ లిఖిత సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో మంది సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ యం.రామస్వామి, డాక్టర్ సతీష్, డాక్టర్ ఉమాచంద్, దాకారపు రవిప్రకాష్, హరినారపరెడ్డి, పి.జానకిరామ్, అజిత్‌బాబు, టీం సేవియర్స్ ప్రణీత్, కళ్యాణి, షేక్ ఖాదర్‌బాషా, మహిళా సేవా సంస్థ ప్రతినిధులు, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, తోట వెంకటేశ్వర్లు, నేలటూరి శివప్రసాద్‌రెడ్డి, యం.వి.యన్.ప్రసాదరావు, తదితరులు పాల్గొని లిఖితను ఆశీర్వదించారు.

## జగనన్న ఏలుబడిలో ప్రజారంజకం



**జలదంకి, నవంబర్ 6, ప్రభాతవార్త** : ఇచ్చిన భరోసా కు కట్టుబడి రాష్ట్రంలో ప్రజారంజిక పాలన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏలుబడిలో కొనసాగుతుందనీ జగదంకి మండల వైకాపా కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి కొనియాడారు. జగనమోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర ఆరేళ్ళు పూర్తి అయిన సందర్భంగా సోమవారం స్థానిక ఆర్‌టిసి బస్‌స్టాండ్ కూడలిలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కేకు ను కట్ చేశారు. ఈ సందర్భంగా పాలవల్లి మాట్లాడుతూ 2017 నవంబర్ 6 వ తేది న ఇడుపులపాయలో పాదయాత్ర ప్రారంభమైందనీ అన్నారు. రాష్ట్రంలో 13 జిల్లాల్లో సాగిన యాత్ర శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం లో ముగిసిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి భాధ్యతలు చేపట్టిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీలన్నిటిని దాదాపుగా అమలు చేసి విశ్వసనీయతకు ప్రతి రూపంగా నిలిచారన్నారు. ఫలితంగా అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం పరుగులు తీస్తుందనీ అన్నారు. ఫలితంగా రాష్ట్రంలో ప్రజలు రానున్న ఎన్నికల్లో మరోమారు అండగా నిలిచేందుకు ఉవ్విల్లురుతున్నారనీ అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ని రెండవ సారి ముఖ్యమంత్రి గా చూడాలన్న కృత నిశ్చయం అందరిలో కనపడుతుందనీ పెర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి రాజగోపాల్ రెడ్డి భారీ మెజారిటి తో విజయం సాధించడం ఖాయం అని స్పష్టం చేశారు. గడపగడప కు మేకపాటి దూసుకుపోతున్న వైనాన్ని వివరించారు. ఈ కార్యక్రమములో పార్టీ జిల్లా ప్రచారకార్యదర్శి ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, జెడ్పిటిసి మేదరమెట్ల శివలీలమ్మ, సొసైటి అధ్యక్షుడు రవిరెడ్డి నేతలు కోర్సిపాటి రామిరెడ్డి, ఎస్‌వి శేషారెడ్డి, తిమ్మసముద్రం, వేములపాడు సర్పంచ్ లు రావి.ప్రసాద్ నాయుడు, బివి, కృష్ణారెడ్డి, వంటేరు లక్ష్మినరసారెడ్డి, దేవరపల్లి మధుసూధన్‌రెడ్డి, కమతం సుబ్బారావు, ఆదిశేషులు తదితరులు పాల్గొన్నారు.

## 61వ సారి రక్తదానం చేసిన కండ్లగుంట మధుబాబునాయుడు



**కావలి, నవంబరు 6 ప్రభాతవార్త** : సోమశిల ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు సోమవారం కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో 61వ సారి రక్తదానం చేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా మధుబాబునాయుడు మాట్లాడుతూ తాను విద్యార్థి నాయకుడుగా వున్నప్పుడు మొదటి సారి రక్తదానం చేయడం జరిగిందన్నారు. అప్పటి నుండి తరచుగా రక్తదానం చేయడం జరుగుతుందన్నారు. కావలిలో రెడ్‌క్రాస్ రక్త కేంద్రం ప్రారంభించిన నాటి నుండి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తం ఇస్తున్నట్లు తెలిపారు. తన పిల్లలు కూడా తరచుగా రక్తదానం చేస్తున్నారన్నారు. 61వ సారి రక్తదానం చేసిన మధుబాబునాయుడుని రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్, చైర్మన్ డి.రవిప్రకాష్, కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు అభినందించారు.

## వేమిరెడ్డి దంపతులకు అంకినపల్లి అభినందనలు

**వింజమూరు, నవంబర్6, ప్రభాతవార్త** : రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ డైరెక్టర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలకు మాజీ ఎఫ్‌సిఐ డైరెక్టర్, వైసిపి సీనియర్ నాయకులు అంకినపల్లి ఓబులురెడ్డి అభినందనలు తెలిపారు. టిటిడి బోర్డ్ సభ్యులుగా ఉన్న ప్రశాంతిరెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర భారతదేశం తిరుమల తిరుపతి దేవస్థానాల చైర్మన్‌గా పదవిని ఇవ్వడంతో సోమవారం ఢిల్లీలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో టిటిడి చైర్మెన్ భూమన కరుణాకర్‌రెడ్డి , ఆలయ ఇఒ ధర్మారెడ్డిలు ఆమెకు నియామక పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేశారు. ఈసందర్భంగా ఢిల్లీలో అంకినపల్లి ఓబుల్‌రెడ్డి వారిని కలిసి అభినందనలు తెలిపారు. వింజమూరు మండల లక్ష్మీనర్సింహస్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జొన్నవాడలో శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ధర్మప్రచార యాత్ర,సుదర్శనహోమం



**బుచ్చి నవంబర్ 6 ప్రభాతవార్త** వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నరసింహకొండ వారు నిర్వహిస్తున్న ధర్మప్రచార వారోత్స వాలలో బాగంగా సోమవారం పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడకు వచ్చారు. అమ్మవారి సన్నిధిలో సుదర్శన హోమం, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 7 గంటలకు వేదమంత్రోచ్చరణ ,మంగళవాయిద్యాల నడుమ స్వామి అమ్మవార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గోని కళ్యాణం వీక్షిం చా రు. ఈ కార్యక్రమంలో శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం చైర్మన్ పుట్టాలక్ష్మీసుబ్రమణ్యంనాయుడు, లక్ష్మీకాంతమ్మ దంపతులు, దేవస్థానం ఇఒ విరుపార్ళుల గిరికృష్ణా, వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ఆలయ సిబ్బంది,అర్చకులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ స్థలంలో వేసిన ఇళ్లు తొలగింపు



**కోవూరు, నవంబరు6ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మలదిబ్బ లేఅవుట్‌లో ప్రభుత్వ స్థలాన్ని ఇటీవల కొందరు ఆక్రమించి గుడిసెలు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ విషయమై ప్రభా త వార్తలో ప్రచురితమైన ప్రభుత్వ స్థలమా .. వేసేయ్ పాగా అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి రెవెన్యూ, పంచాయతీ అధికారులు స్పందించారు. ఈ మేరకు సోమవారం రెవెన్యూ , పోలీస్, పంచాయతీ పర్యవేక్షణలో ప్రభుత్వ స్థలంలో వేసిన గుడిసెలను పూర్తిగా తొలగించేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ ఈ లేఅవుట్‌లో ఉన్న ప్రభుత్వ స్థలం పూర్తిగా పంచాయతీ ఆధీనంలో ఉందని, ఈ స్థలాన్ని ఎవరైనా ఆక్రమిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## టీడీపీ జెండా రెపరెపలాడాలి




**నెల్లూరు నవంబర్ 6, ప్రభాతవార్త-వైద్యం** నగర నియోజకవర్గంలో టీడీపీ జెండా రెపరెపలాడేలా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని గోమితినగర్‌లో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీపై నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ల నాయకులకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టనున్న మేనిఫెస్టోని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకర్గ పరిశీలకుడు రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, షేక్ కరిముల్లా, నగర నియోజకవర్గ అధ్యక్షుడు మామిడాల మధు, ఖాదర్‌బాషా, అన్నంగి ప్రసాద్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్ప పాదయాత్ర చారిత్రాత్మకం -ఎమ్మెల్యే



**మర్రిపాడు, నవంబర్6,ప్రభాతవార్త :** ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు , ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన ప్రజా సంకల్ప పాదయాత్ర చారిత్రాత్మకమని , ప్రజా సంకల్ప పాదయాత్ర 6సంవత్సరాలు పూర్తిఅయినా ఇంకా ప్రజల గుండెల్లో అలాగే నిలిచిపోయిందని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని తమ నివాసంలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఇచ్ఛాపురం నుంచి ఇడుపులపాయ వరకు నిర్వహించిన ప్రజాసంకల్ప పాదయాత్ర పూర్తయి ఆరుసంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగానాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరి సమస్యలు తెలుసుకోవాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరిని స్వయంగా కలవాలని సంకల్పించి ముఖ్యమంత్రి 341రోజుల పాటు 3648కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డిని రాష్ట్ర ప్రజలందరూ నమ్మి ఆయన్ను ముఖ్యమంత్రి ని చేసుకున్నారని, అధికారంలోకి వచ్చాక నవరత్నాల పథకాలతో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. తండ్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మాదిరిగా పేదవాడి గుండెల్లో బ్రతకాలన్న జగన్మోహన్‌రెడ్డి ఆశయమే ప్రజల సంక్షేమానికి దారి చూపిస్తుందన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి కోట్లాది రూపాయలను ప్రజలకు నేరుగా అందజేసి వారిని ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. పేదలందరిని ఏకం చేసే వేదికగా సామాజిక సాధికార యాత్ర జరుగుతుందని ఎస్సీ, ఎస్టీ, బిసి , మైనార్టీలకు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తూ సాగుతున్న ఈ యాత్ర త్వరలోనే ఆత్మకూరు నియోజకవర్గానికి చేరుకుంటుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలు ఈ సామాజిక సాధికార బస్సు యాత్రల్లో వేలాదిగా పాల్గొని ముఖ్యమంత్రి చేసిన సంక్షేమపాలన కొనసాగేలాచేసుకుందామన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నెల్లూరు స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా




**నెల్లూరు అర్బన్,నవంబర్6,ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా స్వర్ణకారుల సంఘం సోమవారం కలెక్టరేట్ ఎదుటు పెద్దఎత్తున ధర్నా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం నాయకులతో పాటు పెద్దఎత్తున స్వర్ణకారులు పాల్గొన్నారు. స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి స్వర్ణకరణ సంఘం నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తమ సమస్యలను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కలెక్టర్ హరినారాయణన్‌కు సోమవారం జగనన్న చెబుదాం స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందించడం జరిగింది. స్వర్ణకారులు నెల్లూరులో గత 50ఏళ్లుగా చేతి వృత్తిని నమ్ముకుని పదివేల కుటుంబాలు నెల్లూరు పట్టణంలో జీవిస్తున్నారని కాగా గత 15సంవత్సరాలుగా బయట రాష్ట్రాలు ఆయినటువంటి బెంగాళీలు,మరాఠీలు,మార్వాడీలతో అనేక సమస్యలు వస్తున్నాయని వారు నమ్మకంగా ఉంటూ తమ బంగారాన్ని తీసుకుని పారిపోతున్నారని తాము చేసే తరుగులు కాకుండా తక్కువ తాము చేసి తక్కువ ధరలకు పనిచేస్తున్నారని ఏ విధంగా వారి పని కాకుండా తమ వృత్తిలో ఉన్న అన్ని రంగాలను నాశనం చేస్తున్నారని స్వర్ణకారుల సంఘం తరుపున తమ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని తాము పోగొట్టుకున్న బంగారాన్ని తమకు అందించే విధంగా కంట కట్టిన చర్యలు పట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన



**సైదాపురం, నవంబర్ 6, ప్రభాతవార్త** రాష్ట్రంలోఅర్హులైన ప్రతి పేదవానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిత్యం ప్రజల కోసం పాటుపడుతూ వారి అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని తుమ్మలతలుపూరు గ్రామ సచివాలయం పరిధిలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఇడుపులపాయ నుంచి ఇచ్చాపురం వరకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర ఆరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తుమ్మలతలుపూరు గ్రామంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ఆయా కుటుంబ సభ్యులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం ద్వారా పొందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్‌లెట్‌ను లబ్దిదారులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్ర ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు, తహశీల్దార్ శ్రీనివాసులు, వైసీపీ మండల అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వరదబండి ప్రభాకర్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ గుంటమడుగు శ్రీనివాస్ రాజు, గ్రామ నాయకులు, ఉపసర్పంచ్ దాసినేని శ్రీకాంత్‌చౌదరి, వెంకటయ్య నాయుడు, శ్రీహరి, వెంకటయ్య, మండల నాయకులు శేషయ్య నాయుడు, అభిరాజ్, వివేక్ రెడ్డి, సుబ్బారెడ్డి, రామ్ గోపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, శివకుమార్ యాదవ్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టికృషితో విజయవంతం చేయాలి



**కోవూరు నవంబర్ 6ప్రభాతవార్త** ఆంద్రప్రదేశ్‌కు జగనే సిఎం ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని కోవూరు నియోజకవర్గంలో ఈనెల 9 వ తేది నుండి సమిష్టి కృషితో విజయవంతం చేసేలా ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కృషి చేయాల్సిన అవసరం ఉందని కోవూరు ఎమ్మెల్యే య నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కున్నారు. నెల్లూరులోని కార్యాలయంలో సోమవారం రాత్రి కోవూరు నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిదులు మండల పార్టీ కన్వీనర్లు ముఖ్యులతో ప్రత్యేకక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మ్యానిపెస్ట్‌లో ఇచ్చిన 99 శాతం హామిలను నెరవేర్చినఘనత ముఖ్యమంత్రిదేనని ప్రజల ముగ్గింటికే ప్రభుత్వ పథకాలు అందజేయడమే కాకుండా అర్హతకలిగిన ప్రతిఒక్కరికి పార్టీలతో ప్రమేయం లేకుండా పథకాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఇటువంటి విషయాలను ప్రజలలోకి బలవంతంగా తీసుకొని వెళ్ళెలా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర వ్యవసాయసలహామండి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, ఎంఎంసి చైర్మన్‌రా ధాకృష్ణారెడ్డి, కోవూరు నియోజకవర్గంలోని 5మండలాలకు సంబందించిన కన్వీనర్లు, జడ్‌పిటిసిలు పాల్గొన్నారు.

## ఈ నెల 14న ఐఎబి సమావేశం



**నెల్లూరు అర్బన్,నవంబర్6,ప్రభాతవార్త** ఈ నెల 14వ తేదీన నెల్లూరు జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ తెలిపారు. సోమవారం కలెక్టరే ట్లోని తిక్కన ప్రాంగణంలో జరిగిన జగనన్నకు చెబుదాంలో డెల్టాకు సాగునీరు విడుదల చేయాలని, అవినీతి సలహా మండలి సమావేశం నిర్వహించాలని రైతులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఈ నెల 13వ తేదీన సాగునీటి సలహా మండలి సమావేశం జరుగుతుందని, సమావేశంలో పంటలకు సాగునీటి విడుదల పై కమిటీ తగిన నిర్ణయం తీసుకుంటుందని రైతులకు తెలియజేశారు. అయితే ప్రభుత్వం దీపావళి సందర్భంగా 13వ తేదీ సెలవుదినంగా ప్రకటించడంతో 14వ తేదీ నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## గ్రామనిధులు దారి మళ్లించి అభివృద్ధిని అడ్డుకున్న వైకాపా ప్రభుత్వం



**నెల్లూరుఅర్బన్ నవంబరు6 ప్రభాతవార్త** గ్రామనిధులును దారి మళ్లించటం ద్వారా గ్రామాల అభివృద్దిని ఈ వైకాపా ప్రభుత్వం అడ్డుకుందని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. గ్రీవెన్స్ సందర్భంగా ఆయన గ్రామనిధుల దారిమళ్లింపుపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కూర్మానాద్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం రౌతు వినయ్ ఆత్మహత్య కేసులో దోషులను త్వరితగతిన గుర్తించి వారికి కఠినంగా శిక్షపడేలా చేయ్యాలని ఎస్పీపి వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వైకాపా ప్రభుత్వం అధికారంలోని వచ్చిన నాటినుండి కేంద్రం ఇస్తున్న నిధులను కూడా గ్రామాలకు అందకుండా చేసి గ్రామాభివృద్ధి కుంటుపడేలా చేశారన్నారు. గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లు దారుణంగా తయారైయ్యాయన్నారు. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అత్యవసర రోడ్డు అని భావించిసొంత నిధులనుండి రూ.5 లక్షలు మంజూరు చేయించి రెండు నెలలు పూర్తిఅయినా నేటికీ రోడ్డు పనులు ప్రారంభం కాలేదన్నారు. పాటూరు గ్రామంలో చెరువల వేలం లో కేవలం 10వేలు కట్టిన వైకాపా పెత్తందార్లు అందులోని చేపలను పట్టుకుని భారీ లాబాలు అర్జించారని, పంచాయితీకి రావాల్సిన నగదును ఈ విధంగా దారిమళ్లించటం దారుణమన్నారు. నెల్లూరు రూరల్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి రూరల్ నుఅభివృద్ధి చేస్తామని ప్రకటించటం ఆహ్వానించదగ్గ పరిణామమని, అయితే మిగిలిన ప్రాంతాల పరిస్దితి ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే 60శాతం పైగా రోడ్డు దెబ్బతిని రూరల్ ప్రాంత వాసులు నానా ఇబ్బందులు పడుతున్నారని, రానున్న వర్షాకాలంలో పరిస్థితి ఇంకా దారుణంగా తయారౌతుందన్నారు. అలాగే బుచ్చిరెడ్డి పాలెంలో ఆత్మహత్యకుపాల్పడిన రౌతు వినయ్ కుటుంబ సబ్యులు గత వారం రోజులుగా పోలీసు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా నేటికీ కేసు నమోదుచేసి చర్యలు తీసుకోకపోవటం విచారకరమన్నారు. స్వామి మాల వేసుకున్న వినయ్‌పై దాడి జరగటం దారుణమని వెంటనే పోలీసులు నిజా నిజాలు వెలికితీసి నింధితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, శరవణ, మౌనేష్,వర్షన్, కేశవ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9వ తేది నుండి జగనన్నే ఎందుకు ఎపికి సియం



**రాపూరు, నవంబరు6ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్టానికి జగనన్నే ఎందుకు ముఖ్యమంత్రి అనే కార్యక్రమం ఈ నెల 9వ తేది బుదవారంనుండి నిర్వహించనున్నట్లు రాపూరు మండల వైసిపి కన్వినర్ పాపకన్ను దయాకర్ రెడ్డి తెలిపారు. సోమవారం రాపూరు బిట్ 1 సచివాలయంలో ఈ కార్యక్రమంపై ఆయన నాయకులకు, గ్రామ వాలంటీర్లకు, అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఆంధ్ర రాష్టానికి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎందుకు కావలి అన్న విషయాలను ప్రతి ఇంటికి తిరిగి వివరించాలన్నారు. మొదటి విడతగా నిర్వహించనున్న సచివాలయంపరిధిలో మద్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వివిద సంక్షేమ పథకాల లబ్దీదారులవివరాలను డిస్‌ప్లే ద్వారా ప్రదర్శించడం చేయాలని ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,సచివాలయం సిబ్బంది,సచివాలయం కన్వినర్‌లు, గృహసారధులు,గ్రామ,వార్డు వాలంటీర్లు, పార్టీ మద్దతుదారులు, పథకాల లబ్దీదారులుపాల్గోంటారన్నారు. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 7 గంటలకు సచివాలయం పరిధిలో పార్టీ జెండా ఎగురవేయడంచేయాలని ఇందులో సచివాలయం కన్వినర్‌లు, గృహసారధులు, పార్టీ మద్దతుదారులు, పార్టీ సానుభూతి పరులు ,మండల పార్టీ ఆధ్యక్షులు,జెడ్‌పిటీసిలు, యంపిపి,యంపిటీసిలు,జెసిఎస్ కన్వినర్‌లు, సొసైటీ ఛైర్మన్‌లు ,సర్పంచ్‌లు,సినియర్ నాయకులు పాల్గోంటారన్నారు. రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు గ్రామంలో నాయకులతో బోజనం చేసిరాత్రి అక్కడ బస చేయాలన్నారు. మరుసటి రోజు ఉదయం 8 గంటలకు ఆంధ్రకు జగన్ ఎందుకు కావాలి అన్నవిషయంపై అందరూ కలసి ఇంటింటికి ప్రచారం చేయాలన్నారు. ఇందులో సచివాలయంకన్వినర్‌లు,గృహసారధులు,గ్రామ వార్డు వాలంటీర్లు, పార్టీ మద్దతుదారులు,పార్టీ సానుభూతి పరులు,మరియు ముఖ్య నాయకులు పాల్గోంటారనిఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల సినియర్ నాయకుడు బత్తిన పట్టాభి రామి రెడ్డి,జెసిఎస్‌కన్వినర్ దందోలు నారాయణ రెడ్డి, నాయకులు ఏటూరు విజయ శేఖర్ రెడ్డి, గద్దం వెంకటరమణా రెడ్డి,పుట్టంరెడ్డి క్రిష్టా రెడ్డి, కె. మధుసూధన్ రెడ్డి,రాపూరు బిట్ 1 సచివాలయం కన్వినర్‌లు మాదమాల పిచ్చి రెడ్డి, దమ్మాయి రమణయ్య, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసులు,వార్డు వాలంటీర్లు వున్నారు.

## మండలంలో పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ ఇ.ఓ



**రాపూరు, నవంబరు6ప్రభాతవార్త** రాపూరు మండలంలోని పలు పాఠశాలలను సోమవారం డిప్యూటి ఇఒయం.ప్రసన్న లక్ష్మీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాపూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. పాఠశాలలో మద్యాహ్న బోజనాన్ని తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యాప్రమాణాల ఏ మేరకు వున్నాయన్న విషయాలను విద్యార్ధులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి,గదులలో పరిశుభ్రతను పరిశీలించారు. వచ్చే పదవ తరగతి గణనీయమై పలితాలు సాధించే దిశగా ఆధ్యాపకులు కృషి చేయాలని కోరారు. పదవ తరగతి విద్యార్ధులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యార్ధులకు ఇప్పటికే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లుపాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు బాలసుబ్రమణ్యం తెలిపారు. అనంతరం ఆమె మల్లమ్మగుంట వద్ద వున్న శ్రీ కరుణామయి విద్యాలయాన్ని తనిఖీ చేశి ఈ పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు తరగతు లురెన్యువల్‌కు సంబందించిన అన్ని వసతులు,నిపుణులైన ఆధ్యాకులు వున్నారా అన్న విషయాలను పరిశీలించి, పాఠశాలలోతరగతి గదులను,క్రీడా మైదానాన్ని పరిశీలించి రికార్డులు పరిశీలించి విద్యార్ధులతో మాట్లాడారు. డిప్యూటి ఇఓ వెంటయంఇఒ 2 షేక్ జిలానీ కరుణామయి విద్యాలయం ప్రధానోపాధ్యాయుడు పి. శంకరయ్య,ఇతర ఆధ్యాపకులు వున్నారు.

## కండలేరులో అడుగంటిన నీరు..11.311 టీయంసీల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు), నవంబరు6ప్రభాతవార్త**



తెలుగుగంగలో అంతర్భాగమైన కండలేరు జలాయం లో నిటి మట్టం అడుగంటి పోయి ప్రస్తుతం కేవలం11.311టీయంసీల నిటిమట్టం మాత్రమే వుంది. జలాశయం పూర్తి నీటి మట్టం 68 టీయంసీలు కాగా ప్రస్తుతంవర్షాభావం కారణంగా సోమశిల నుండి నిటీ విడుదల లేక పోవడంతో జలాశయం పూర్తిగా అడుగంటి పోయింది. 11.311 టీయంసీల నిటిమట్టంలో జలాశయం డెడ్ స్టోరేజ్ 8.5 టీయంసీలు కాగా మిగిలిన నీరు 2.811 టీయంసీలుమాత్రమే దీంతో కండలేరు కాలువ కింద పంటలు సాగు చేసుకుంటున్న రైతులు సాగునీటికీ ఇబ్బందులు పడుతున్నారు.

## మహిళలకు అనేక సంక్షేమ పథకాలు



**నెల్లూరు నవంబర్ 6, ప్రభాతవార్త-వైద్యం** మహానాడులో మహిళాభివృద్ధి కోసం చంద్రబాబునాయుడు నాలుగు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడని, అవి కాకుండా వారి అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నాడని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొంగూరు నారాయణ వెల్లడించారు. సోమవారం నగరంలోని వెంకటేశ్వరపురం సెంటర్లలో ఉన్న వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జరుగుతున్న అయ్యప్ప భజన కార్యక్రమంలో నారాయణ ఆయన సతీమణి రమలు పాల్గొని, తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం వెంకటేశ్వరపురంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ప్రచారంలో టీడీపీ అధికారంలోని వస్తే మహిళలకు ప్రత్యేక సంక్షేమ ఫలాలను చంద్రబాబు త్వరలో ప్రకటించనున్నారన్నారు. ఆ పథకాల గురించి త్వరలోనే మీ ముందుకు వస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కెపటి ప్రతిభ చాటిన శ్రీచైతన్య విద్యార్ధులు



**నెల్లూరు, నవంబరు6 ప్రభాతవార్త-విద్య** జాతీయస్థాయిలో నిర్వహించిన నాలెడ్జ్ ఎసెస్ మెంట్ టెస్ట్ కెపటి పరీక్షల్లో నగరంలోని స్థానిక వనంతోపు సెంటర్‌లోని శ్రీచైతన్య ఐపిఎల్ క్యాంపస్ విద్యార్ధులు అత్యధిక ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్ధులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వి.కల్పన మాట్లాడుతు ఎంపటి లో తమ విద్యార్ధులు 50 మంది పాల్గొంటే అందులో 25మంది ద్వితీయస్థాయికి అర్హత సాధించారన్నారు. అలాగే సిహెచ్‌పటి లో 21మంది, పిపటిలో 24మంది ప్రతిభ కనపరిచి ద్వితీయ స్థాయికి అర్హత సాధించటం జరిగిందన్నారు. తమ విద్యార్ధులు జాతీయస్థాయిలో ప్రతిభ కనపరచటం గర్వకారణమన్నారు. అనంతరం విద్యార్ధులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ రమేష్, సిబ్బంది ఆంజనేయులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.